పత్రికాప్రకటన　　　　　　　　　　　　　　　　　　కాకినాడ, సెప్టెంబర్ 7, 2018.

పశువులను ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి అనుమతి లేకుండ వాహనాల్లో తరలించడం చట్టరీత్యా నేరమని దీనికి బాధ్యులైన వారికి పట్టుకొని శిక్షలు వేయాలని జాయింట్ కలక్టరు -2 సిహెచ్. సత్తిబాబు తెలిపారు.

శుక్రవారం నాడు కాకినాడ కలక్టరేట్ జాయింట్ కలక్టరు -2 ఛాంబర్ లో పశుసంవర్థకశాఖ ఏర్పాటు చేసిన పశువుల వధ, రవాణా చట్టరీత్యా నేరమని, వాటిని ఏ రకంగా అరికట్టాలనే అంశంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి-2 మాట్లాడుతూ వాహనంలో 6 పశువులనే తరలించాలని ఎక్కువ పశువుల రవాణాకు రవాణా శాఖ వారు అనుమతి ఇవ్వకూడదని చెప్పారు. జాతీయ రహదారులపై పోలీసులు తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణా జరిగితే ఆ పశువులను రిజిష్టరు అయి వున్న గోసాలలకు తరలించాలన్నారు. మాంసం కోసం అక్రమంగా రవాణా అవుతున్న పశువులకు సంబంధించి పశువైద్యాధికారి ధృవీకరణ పత్రం ఇవ్వాలన్నారు. చూలి ఉన్న పశువులను వధశాలలకు పంపకూడదని అట్లే వారిపై కేసులు పెట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆవులను పశువధశాలలకు పంపకూడదని, ఆదేశాలు ఇచ్చిందని, అలా పంపిన వారు శిక్షార్హులని జెసి -2 తెలిపారు. పంచాయితీల్లో పంచాయితీ సెక్రటరీలకు పశువుల అక్రమ రవాణా పశువధ నిరోధంపై తగు చర్యలు చేపట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయితీశాఖ అధికారులకు సూచించారు.

జిల్లాలో వున్న గోసాలలను పశువైద్యాధికారులు తనిఖీ చేసి పశువులకు పరీక్షలు నిర్వహించాలని జెసి-2 సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పశువులను వాహనాల్లో తరలించరాదని, ప్రయాణం చేయుటకు తగిన ఆరోగ్యం కలిగి ఉండాలని పశువైద్యులు పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ ఇచ్చిన వాటినే తరలించాలని ఆయన తెలిపారు. వాహనంలో పశువుల చికిత్సకు అవసరమైన మందులు, పరికరాలు ఉంచాలన్నారు. మున్సిపల్ సిబ్బంది పశువుల సంతల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రతి వాహనంలో పశువుల పరిరక్షణకు ఒక మనిషి ఉండాలని జెసి తెలిపారు. పశువులు తరలించే వాహనాల్లో ప్రత్యేక డిజైన్ కలిగి ఒక్కొక్క పశువుకు 2 అడుగులు దూరం ఉండేలా ఏర్పాటు చేయాలని, పశువులకు దెబ్బలు తగులకుండ 6సెం.మీటర్ల మందం వరకు ఎండు గడ్డి వేయాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ పోలీస్, రవాణా శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)